క్రీడాకారులకు అండగా ఉంటా

- ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్
- జిల్లా స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

క్రీడాకారులతో విప్ లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, తదితరులు

జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 24: క్రీడాకారులకు అండగా ఉంటానని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోని వివేకానంద మినీ స్టేడియంలో జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ పోటీలను మంగళవారం ఆయన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ, తాను క్రీడా మైదానం నుంచే రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తూ, క్రీడాకారులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తున్నదన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహిస్తామని తెలిపారు. క్రీడాకారులు ఉదయాన్నే లంచ్ బాక్స్ తెచ్చుకొని క్రీడల్లో పాల్గొనడం బాధాకరమని, ఇక్కడే భోజనం ఏర్పాటు చేసేలా ప్రజాప్రతినిధులు, అధికారులు చూడాలన్నారు. ఇందుకు తనవంతుగా ఆర్థిక సాయం అందిస్తానన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ మాట్లాడుతూ, క్రీడలు శారీరక దారుఢ్యానికి, స్నేహభావానికి దోహదపడుతాయన్నారు. వివేకానంద మినీ స్టేడియంలో ఓపెన్ జిమ్, రన్నింగ్ ట్రాక్, బాస్కెట్ బాల్ స్టేడియం, పెవిలియన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. క్రీడాకారులకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి–లక్ష్మణ్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ఎస్‌జీఎఫ్ జిల్లా సెక్రటరీ లక్ష్మీరాం నాయక్, జిల్లా విద్యాధికారి జగన్మోహన్‌రెడ్డి, డీవైఎస్‌వో రవిబాబు, కౌన్సిలర్ చుక్క నవీన్, నాయకులు, క్రీడాకారులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

జగిత్యాల టౌన్/జగిత్యాల రూరల్/మారుతీనగర్/కోరుట్ల/కొడిమ్యాల, సెప్టెంబర్ 24: జిల్లా కేంద్రంలోని ఎస్‌కేఎన్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయి ట్రెక్కింగ్ క్యాంపునకు సెలెక్ట్ అయిన అనూషను ప్రిన్సిపాల్ అరిగెల అశోక్, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ ఆడెపు శ్రీనివాస్, కే శ్రీనివాస్, అధ్యాపకులు అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు రాజు, సాయి మధుకర్, గోవర్ధన్, సురేందర్, వేణు, రాహుల్, శ్రీనివాస్, రామచంద్రం, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ చైర్మన్ ప్రొఫెసర్ రామకృష్ణ అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉపన్యాసకుడు, జాతీయ ఎన్ఎస్ఎస్ అవార్డు గ్రహీత డాక్టర్ ఎస్ మనోహరాచారి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు డాక్టర్ శ్రీలత, సుజాత, వైస్ ప్రిన్సిపాల్ చంద్రయ్య, ఎన్ వాసవి, ప్రమోద్‌కుమార్, రాంచందర్, నీరజ, జమున, సునీత, వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే, స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాలల్లో నిర్వహించిన వేడుకల్లో ఎన్ఎస్ఎస్ జిల్లా నోడల్ అధికారి డాక్టర్ ఆడెపు శ్రీనివాస్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆలియామక్సూద్, ఎన్ఎస్ఎస్ అధికారి తిరుపతి రెడ్డి, రామకృష్ణ కళాశాల కరస్పాండెంట్ రామకృష్ణ, ప్రిన్సిపాళ్లు కొక్కుల రాజేందర్, వెంకట రమేశ్, డైరెక్టర్ పల్లెర్ల నరేశ్, ఎన్ఎస్ఎస్ అధికారులు ఎండీ అప్సర్, రాకేశ్, అధ్యాపకులు రిజ్వాన, శిల్ప, సునీత, సుమేరా, రాజయ్య, మాధవి, శ్రీలత, స్వరూప, విద్యార్థులు పాల్గొన్నారు. మెట్‌పల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి గోవిందుల వెంకటేశ్‌ను ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, అధ్యాపకులు శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాస్, జగపతి, మహేశ్వరీ, నర్సయ్య, సుదర్శన్, ప్రతిభ తదితరులు పాల్గొన్నారు. కోరుట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన వేడుకల్లో ప్రిన్సిపాల్ గౌసూర్ రహమాన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గంగాప్రసాద్, అధ్యాపకులు నటరాజన్, హబీబ్, శ్రీనివాస్, సుబ్రహ్మణ్యం, మొయిజొద్దీన్, స్వరూప, సంధ్య, వసుధ, వంశీ, ప్రశాంత్, రాజు, శిరీష్, విద్యార్థులు పాల్గొన్నారు. కొడిమ్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన వేడుకల్లో ఎస్ఐ సందీప్, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వేణు, ఎన్ఎస్ఎస్ అధికారి తిరుపతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు ఎంఈవోలుగా అదనపు బాధ్యతలు

మల్యాల/జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 24: జిల్లాలో పలువురు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు ఎంఈవోలుగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. మల్యాల మండల ఎంఈవోగా పోతారాం స్కూల్ హెడ్మాస్టర్ జయసింహారావు, జగిత్యాల రూరల్ ఎంఈవోగా లక్ష్మీపూర్ స్కూల్ హెడ్మాస్టర్ గాయత్రి, గొల్లపల్లి ఎంఈవోగా మల్లన్నపేట స్కూల్ హెడ్మాస్టర్ జమునా దేవి, కథలాపూర్ ఎంఈవోగా సిరికొండ స్కూల్ హెడ్మాస్టర్ ఎల్ శ్రీనివాస్, కోరుట్ల ఎంఈవోగా యూసుఫ్‌నగర్ స్కూల్ హెడ్మాస్టర్ నరేశమ్, రాయికల్ ఎంఈవోగా రాయికల్ బాలికల స్కూల్ హెడ్మాస్టర్ రాఘవులు, బీర్‌పూర్ ఎంఈవోగా నర్సింహులపల్లె స్కూల్ హెడ్మాస్టర్ నాగభూషణం, పెగడపల్లి ఎంఈవోగా నామాపూర్ స్కూల్ హెడ్మాస్టర్ సులోచనాదేవి, కొడిమ్యాల ఎంఈవోగా నమిలకొండ స్కూల్ హెడ్మాస్టర్ అయుత శ్రీనివాస్, జగిత్యాల అర్బన్ ఎంఈవోగా గోపాల్‌రావుపేట స్కూల్ హెడ్మాస్టర్ భీమయ్య, వెల్గటూర్ ఎంఈవోగా చెగ్యాం స్కూల్ హెడ్మాస్టర్ ప్రభాకర్, ఇబ్రహీంపట్నం ఎంఈవోగా గోధూర్ స్కూల్ హెడ్మాస్టర్ మధు, మేడిపల్లి ఎంఈవోగా దమ్మన్నపేట స్కూల్ హెడ్మాస్టర్ లలిత, బుగ్గారం ఎంఈవోగా బుగ్గారం స్కూల్ హెడ్మాస్టర్ వెంకటేశ్వర్లు, సారంగపూర్ ఎంఈవోగా సారంగపూర్ బాలికల పాఠశాల హెడ్మాస్టర్ కిశోర్, ఎండపల్లి ఎంఈవోగా గుల్లకోట స్కూల్ హెడ్మాస్టర్ రామచంద్రం, బీమారం ఎంఈవోగా మన్నెగూడెం స్కూల్ హెడ్మాస్టర్ మధుసూదన్‌రెడ్డి, ధర్మపురి ఎంఈవోగా తీగల ధర్మారం స్కూల్ హెడ్మాస్టర్ శంకరయ్య, మెట్‌పల్లి ఎంఈవోగా సత్తక్కపల్లి స్కూల్ హెడ్మాస్టర్ చంద్రశేఖర్, మల్లాపూర్ ఎంఈవోగా రాఘవపేట స్కూల్ హెడ్మాస్టర్ దామోదర్‌రెడ్డికి అదనపు బాధ్యతలు అప్పగించారు.

పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారులు

జగిత్యాల టౌన్/ ఇబ్రహీంపట్నం/వెల్గటూర్/మేడిపల్లి/మల్యాల/పెగడపల్లి, సెప్టెంబర్ 24: జగిత్యాల మండలం లింగంపేట శివారులోని వరి పొలాలను మండల వ్యవసాయాధికారి వినీల పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వరిలో మొగిపురుగు, అగ్గి తెగులు, ఎండు తెగులు సోకినట్లు గుర్తించినట్లు తెలిపారు. తెగుళ్ల నివారణకు చేపట్టే చర్యలపై రైతులకు వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి నాగరాజు, రైతులు పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నంలో పసుపు, వరి పొలాలను మండల వ్యవసాయాధికారి రాజ్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెగుళ్లపై రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈవోలు వినోద్, సాగర్, రవళి, నవిత, రైతులు రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజేందర్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు. ఎండపల్లి మండలం గొడిసెలపేటలో వరి, పత్తి చేలను వ్యవసాయాధికారులు పరిశీలించారు. ఏఈవో సందీప్, రైతులు పాల్గొన్నారు. మేడిపల్లి మండలంలో వరి, మక్క చేలను ఏఈవోలు సురేందర్‌నాయక్, నరేందర్, అనిల్, సాయిప్రియ, స్రవంతి పరిశీలించారు. మల్యాలలో వరి చేలను ఏవో చంద్రదీపక్, ఏఈవోలు శ్రీనివాస్, మంజుల పరిశీలించారు. పెగడపల్లి, ఏడుమోటలపల్లి, నామాపూర్ గ్రామాల్లో వరి, కంది పంటలను ఏఈవోలు సరోజనీ, పవన్, మల్లేశం, నదీం పరిశీలించారు.

ఎన్‌సీసీతో రక్షణ దళాల్లో ఉద్యోగావకాశాలు

జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 24: ఎన్‌సీసీతో రక్షణ దళాల్లో ఉద్యోగావకాశాలు వస్తాయని సుబేదార్ మనోజ్‌సింగ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్.కె.ఎన్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన ఎన్‌సీసీ ఎన్‌రోల్‌మెంట్ కార్యక్రమానికి 9వ బెటాలియన్ నుంచి ఆర్మీ అధికారి సుబేదార్ మనోజ్‌సింగ్, హవల్దార్ ఉపేందర్‌సింగ్ హాజరయ్యారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులకు శారీరక దృఢత్వం, పరుగు పందెంలో సామర్థ్య పరీక్షలను నిర్వహించి ఎన్‌సీసీలో చేర్చుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అరిగెల అశోక్, ఎన్‌సీసీ అసోసియేషన్ సీసీ అధికారి లెఫ్ట్‌నెంట్ పర్లపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

'డబుల్' ఇండ్లను త్వరగా పూర్తి చేయాలి

జగిత్యాల టౌన్, సెప్టెంబరు 24: డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచి, త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సత్యప్రసాద్ సూచించారు. జగిత్యాల మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ, నూకపల్లిలో డబుల్ బెడ్రూం ఇండ్లల్లో చేపడుతున్న డ్రైనేజీ, తాగునీటి వసతి, విద్యుత్ సౌకర్యం, ఇతర పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పీఆర్ ఈఈలు రహమాన్, శేఖర్‌రెడ్డి, డిప్యూటీ ఈఈ రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, తహసీల్దార్ పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగులకు అందని ప్రయోజనాలు

జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 24: జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు, ఉపాధ్యాయులు ఉద్యోగ విరమణ పొంది ఆరు నెలలు గడిచినా ప్రయోజనాలు అందకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు పేర్కొనారు. ఈ మేరకు మంగళవారం స్థానిక వివేకానంద మినీ స్టేడియంలో పెన్షనర్స్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లాలో 264 మంది విశ్రాంత ఉద్యోగులకు ఉద్యోగ విరమణ ప్రయోజనాలు అందలేదని తెలిపారు. సమావేశంలో పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జిల్లా హరి అశోక్‌కుమార్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్‌పై అవగాహన

జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 24: జిల్లా కేంద్రంలోని బండారి గార్డెన్స్‌లో కేజీఆర్, శ్రీచైతన్య హైస్కూల్ విద్యార్థులకు ప్రముఖ స్పీకర్ దివాస్ గుప్తా కమ్యూనికేషన్ స్కిల్స్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాలల డైరెక్టర్లు గోవర్ధన్‌రెడ్డి, గంగారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 24: జాబితాపూర్ మాజీ సర్పంచ్ అంకం మమత ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని మంగళవారం జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి–లక్ష్మణ్ పరామర్శించారు. ఆమె వెంట కౌన్సిలర్ బద్ధం లతాజగన్, క్యాదాసు నవీన్, చుక్క నవీన్, తోట మల్లికార్జున్, అల్లె గంగాసాగర్, కమల్‌బాయ్ తదితరులున్నారు.

అంగన్‌వాడీల గృహ సందర్శన

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 24: పోషణ మాసంలో భాగంగా మోరపెల్లి గ్రామంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లావణ్య ఆధ్వర్యంలో గృహసందర్శన కార్యక్రమం నిర్వహించారు. చిన్న పిల్లలున్న ఇండ్లకు వెళ్లి పోషకాహారం గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ టీచర్లు సంకోజు పద్మరాణి, జమున, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

పంటల సాగుపై రైతులకు అవగాహన

సారంగాపూర్/కొడిమ్యాల, సెప్టెంబర్ 24: సారంగాపూర్, బీర్‌పూర్‌తో పాటు కొడిమ్యాల మండలం పూడూర్ రైతు వేదికల్లో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంటల సాగుపై రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా వ్యవసాయాధికారి వాణి, వ్యవసాయ శాస్త్రవేత్త మురళీమనోహర్ రెడ్డి, ఏవోలు తిరుపతి నాయక్, జ్యోతి, ఏఈవోలు వెంకటేశ్, వినోద్, గ్రిష్మ, మంజుల, రాజేశ్, తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకులు, విద్యార్థుల శ్రమదానం

కోరుట్ల, సెప్టెంబర్ 24: పట్టణంలోని పీవీ నరసింహారావు పశు వైద్య కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని అధ్యాపకులు, విద్యార్థులు శ్రమదానం చేశారు. కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. పశు వైద్య కళాశాల అసోసియేట్ డీన్ దాసరి శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాజ్‌కుమార్, వైద్యులు అంబిక, పరశురాములు, సురేశ్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 24: సంగెంలో గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సుధవేణి భూమయ్యగౌడ్, ఉపాధ్యక్షుడిగా పల్లి ప్రకాశ్‌గౌడ్, కార్యవర్గ సభ్యులుగా పల్లికొండ శ్రీహరిగౌడ్, ముంజ వెంకగౌడ్, సుధవేణి జలంధర్‌గౌడ్, పోతుగంటి పెద్దలింగం గౌడ్, నేరేళ్ల సత్యనారాయణగౌడ్, కిషన్‌గౌడ్, రంగు గణేశ్‌గౌడ్, పెరుమాండ్ల రాములుగౌడ్ ఎన్నికయ్యారు.

కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 24: చిన్నమెట్‌పల్లి గ్రామంలో నవదుర్గా సేవాసమితి నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా నూతిపల్లి ముత్తయ్య, అధ్యక్షుడిగా కొట్టాల మైపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా పంది గంగాధర్, జలెందర్ యాదవ్, మణిదీప్, మహిపాల్, గంగారెడ్డి, కోశాధికారి ఆసం విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా సందిరెడ్డి తిరుపతి, సహాయ కార్యదర్శిగా ఎర్రోల్ల నరేశ్, కార్యదర్శిగా వెంకటేశ్‌తో పాటు పలువురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

జడ్పీ మాజీ చైర్‌పర్సన్‌కు ఆహ్వాన పత్రిక అందజేత

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 24: పట్టణంలో జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత–సురేశ్‌ను నవదుర్గా సేవా సమితి సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. నవదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే దేవీ శరన్నవరాత్రోత్సవాలకు రావాలని ఆహ్వాన పత్రిక అందజేశారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా

సారంగాపూర్, సెప్టెంబర్ 24: సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రైతువేదిక ఆవరణలో మంగళవారం ఆయన 60 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు, తొమ్మిది మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. తహసీల్దార్ వరందన్, ఎంపీడీవో గంగాధర్, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు. అలాగే, రేచపల్లి గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ మేడిపెల్లి మనోహర్ రెడ్డి తండ్రి రాజమల్లారెడ్డి ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబసభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించారు.

మహిళా యూనివర్సిటీకి ఐలమ్మ పేరు పెట్టడం అభినందనీయం

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 24: కోఠి మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టడం అభినందనీయమని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు. కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరు ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పట్టణంలోని చింతకుంట మినీ ట్యాంక్ బండ్ వద్ద పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పాలాభిషేకం చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి హాజరై ఐలమ్మ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్లు బాలే శంకర్, పంబాల రాంకుమార్, పద్మావతి–పవన్, కప్పల శ్రీకాంత్, రజీయొద్దీన్, కూతురు రాజేశ్, రజక సంఘం అధ్యక్షుడు దేవరాజ్, ఉపాధ్యక్షుడు హన్మాండ్లు, కార్యదర్శి మరిపెల్లి శ్రీనివాస్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

మారుతీనగర్, సెప్టెంబర్ 24: గురుకులాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్లకు మంగళవారం టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు వినతి పత్రం అందజేశారు. అలాగే, ఈ నెల 28న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద చేపట్టే మహాధర్నాకు హాజరు కావాలని విన్నవించారు. టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్, చిన్న అంజయ్య, గురుకుల పాఠశాలల జేఏసీ నాయకులు శ్రీనివాస్, తదితరులున్నారు.

విద్యార్థులకు అభినందన

మేడిపల్లి, సెప్టెంబర్ 24: భీమారం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు బండపల్లి అభిషేక్, ఆడే కృష్ణ, అంతడుపుల శ్రీహర్ష, భూమిని హర్షిత్, గుండేటి ప్రవీణ్, బత్తుల అనిల్, మందుల మనూశ్రీ, చిలువేరి రుచిత, పల్లికొండ కీర్తన, చుక్క హన్సిక, తాలుకా దీపిక, చెక్కపల్లి సుచిత్ర, ఆరె పావని, పుప్పాల రచన, ఆకునూరి శృతి, బైర మధుమిత, తాలుకా అక్షయ జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులతో పాటు వ్యాయామ ఉపాధ్యాయుడు పెసరి తిరుమలేశ్‌ను మంగళవారం ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు. మాజీ సర్పంచ్ అరుణ, మాజీ ఎంపీటీసీ అర్జున్, ఏఎంసీ చైర్‌పర్సన్ లావణ్య, ప్రధానోపాధ్యాయుడు జవ్వాజి అశోక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

మేడిపల్లి, సెప్టెంబర్ 24: మేడిపల్లి మండలం తొంబర్‌రావుపేట గ్రామానికి చెందిన మారు భీమారెడ్డి, పోరుమల్లకు చెందిన ఎల్లాల గంగారెడ్డి, పారువెల్లి రణదీప్, భీమారం మండలం మన్నెగూడెంకు చెందిన సుధవేని సత్తెమ్మ ఇటీవల మృతి చెందారు. కాగా, బాధిత కుటుంబాలను మంగళవారం బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించారు. అలాగే, పోరుమల్లకు చెందిన రైతు బంధు సమన్వయ సమితి మాజీ మండలాధ్యక్షుడు మిట్టపెల్లి భూమారెడ్డి వెన్నెముక నొప్పితో బాధపడుతుండగా, ఆయనను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీటీసీల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు రవీందర్‌రావు, నాయకులు రాజర త్నాకర్‌రావు, రాజేశ్వర్‌రెడ్డి, గంగారెడ్డి, లింబాద్రి, శంకర్‌రెడ్డి, నర్సారెడ్డి, భీమయ్య, రాంరెడ్డి, లక్ష్మీనర్సయ్య, శేఖర్, తిరుపతిరెడ్డి, నారాయణగౌడ్, అజీమ్, సాయి, రాజేందర్, జలందర్, మణికంఠ, శశి ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 24: పట్టణంలోని 27వ వార్డుకు చెందిన మహ్మద్ అబ్దుల్ అక్బల్‌కు సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 13 వేల ఆర్థిక సాయం మంజూరైంది. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం లబ్ధిదారుకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చెక్కు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కత్రోజ్ గిరి, సుమన్ రావు, గౌస్, గట్టు రాజు, తదితరులు పాల్గొన్నారు. అలాగే, రాయికల్ మండలం అల్లీపూర్ రైతుమిత్ర ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను కలిసి సంఘం అభివృద్ధికి సహకారం అందించాలని వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు సభ్యులు తెలిపారు.

చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు విరాళం

కొడిమ్యాల, సెప్టెంబర్ 24: మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకు డబ్బుతిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన ఏలేటి కమలాకర్‌రెడ్డి రూ. 10 వేలను రజక సంఘం మండలాధ్యక్షుడు వొడ్నాల సాగర్‌కు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

కొడిమ్యాల, సెప్టెంబర్ 24: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజ్‌కుమార్ సూచించారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. కార్యక్రమంలో కొడిమ్యాల యూనియన్ బ్యాంక్ మేనేజర్ సంజీవ్, ప్రిన్సిపాల్ లావణ్య, ఎఫ్ఎల్పీ కోట మధుసూదన్ పాల్గొన్నారు.

కోరుట్ల, సెప్టెంబర్ 20: పట్టణంలోని అయిలాపూర్ రోడ్డులో యూత్ సభ్యులు శ్రమదానం చేశారు. మున్సిపల్ కమిషనర్ తిరుపతి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, ఎన్విరాన్మెంట్ ఇంజినీరు మహేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత

మల్యాల, సెప్టెంబర్ 24: ముత్యంపేట గ్రామ శివారులోని వరద కాలువ సమీపంలో చెట్ల పొదల్లో ఇద్దరిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుంచి 105 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ నరేశ్‌కుమార్ తెలిపారు. బల్వంతాపూర్ గోదాంలో పని చేస్తున్న బీహార్‌కు చెందిన సంజుకుమార్‌సేన్, పశ్చిమ బెంగాల్‌కు చెందిన చమద్ అలీ మొండల్ గంజాయి తీసుకు వస్తుండగా అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు.

పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణ

మేడిపల్లి, సెప్టెంబర్ 24: రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం జిల్లెల్లలోని బాబూ జగ్జీవన్‌రామ్ వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో పుట్టగొడుగుల పెంపకంపై ప్రతి శనివారం శిక్షణ ఇస్తున్నట్లు డైరెక్టర్ డాక్టర్ రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు సెల్ నంబర్ 81795 86948, 79896 02365లో సంప్రదించాలని సూచించారు.

జగిత్యాల టౌన్, సెప్టెంబరు 24: పొలాస ప్రాంతీయ వ్యవసాయ కళాశాలలో ఈనెల 29న పుట్టగొడుగుల పెంపకంపై రైతులకు, యువతకు శిక్షణ ఇవ్వనున్నట్లు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎల్లాగౌడ్ పేర్కొన్నారు. వివరాలకు సెల్ నంబర్ 63051 89576, 93463 22845లో సంప్రదించాలన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331774-All

PLOTS FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

BUSINESS OFFER